23 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 116 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

- తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22( వెలుతురు):**

ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం



## సింగరేణి కార్మికుకలు దసరా బొనాంజా

34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం

ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు



## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం

ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22( వెలుతురు):**

నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ

## నిర్దేశిత సమయంలో భూ సేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది

అటవీ భూములకు పరిహారంగా ప్రత్యామ్నాయం భూ కేటాయింపు

భూ సేకరణ, పరిహారం పంపిణీలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై వేటు

సత్వర అనుమతుల కోసం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో త్వరలో భేటీ

జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి





తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**

జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని తాము నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారంటూ ఎన్‌హెచ్ఏఐ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకే సారి పంపాలని అధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని

చిన్న చిన్న కారణాలతో జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యం చేయొద్దు...

అభివృద్ధి కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే

భూ సేకరణ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## నేడే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం పర్యటన

**తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు నిలువుటద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలి**

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



## జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



## కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంఙ్మూలం ఆధారంగా ఆరోపణలు

క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం

## దమ్ముంటే బిల్డర్లు, నాయకుల.. ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

**మేడ్చల్,సెప్టెంబర్ 22 ( వెలుతురు):**

హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న



## పేదల ఇళ్లపై బుల్డోజర్లు

కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు

బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్



## జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

- మేడిన్ ఇండియా మరింత బలోపేతం
- స్వదేశీ వస్తువులనే వినియోగించాలి
- జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,సెప్టెంబర్ 22( వెలుతురు):**

జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ. 8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు





## సీఎంఓలో ఆ అధికారిపై విమర్శలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**

ఎడ్యుకేషన్ , ఆర్ అండ్ బి , ఫ్యామిలీ ఫెల్ఫేర్ విభాగానికి రిటైర్డ్ అధికారి గా సీనియర్ ఐఏఎస్ శ్రీనివాస రాజ్ కు అవకాశం ఇవ్వడంపై పలువురు సీనియర్ ఐఏఎస్ లు అసంతృప్తిలో ఉన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నప్పటికీ నుండి ఒక్కరికి అయన అందుబాటులో ఉండటం లేదని జోరుగచర్చ నడుస్తుంది. అటు నేషనల్ హైవే ద్వారా తెలంగాణ కు ఇప్పటి వరకు నూతన ప్రాజెక్టులు తీసుకొచిన పరిస్థితి లేదు. ట్రిబుల్ ఆర్ అంశంలో గందర గోళం నెలకొంది. ఆర్ అండ్ బి ప్రినిసిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ తో సరిగా కో ఆర్డినేషన్ కుదరడం లేదు. రాష్ట్రంలో స్టేట్ రోడ్ల విస్తరణలో అనుకున్నంత పురోగతి లేదు. దీనికి తోడు సరిగా సిబ్బంది లేరట. 950మంది ఉండాల్సిన అవసరం ఉండగా కేవలం రెండు వందల మంది మాత్రమే ఉన్నారు. సరైన స్టాఫ్ లేకపోవడం వల్ల డిపార్ట్మెంట్ లో పురోగతి లేదు. ఒక్కో అధికారికి మూడు నాలుగు విభాగాల పనులు అప్పగిస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్ ఈఎన్సి జయ భారతి పనితీరుపై సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి. శాఖ మంత్రి దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జయ భారతి ఈఎన్సి బాధ్యతల నుండి తనను తప్పించాలని కోరిన పట్టించుకొనే వాడు లేదు. శ్రీనివాస రాజు కింది స్థాయి ఉద్యోగులు కలిసే అవకాశం లేదు. సీఎంఓలో ఆర్ అండ్ బి పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారి వ్యవహార శైలిపై ఉద్యోగులు చెవులు కోరుకుంటున్నారు. మంత్రి సైతం అంటీముట్టనట్లు ఉండటంతో ఎవరికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు సదరు రిటైర్డ్ ఆఫీసర్. నేరుగా ముఖ్యమంత్రి దృష్టి పెడితే తప్ప సమస్యలు పరిస్కారం అయ్యేలా లేదంటున్నారు. వచ్చే డిసెంబర్ నాటికీ వంద మందికి పైగా ఎంప్లాయిస్ రిటైర్ కానున్నారు. ఇటీవల ఎన్నికైన కొత్త అసోసియేషన్ ఈఎన్సీ అడ్మినిస్ట్రేషన్ నోటిస్ కి కొన్ని సమస్యలు తీసుకెళ్తే తాను ఎం చేయలేనని చెప్పినట్లు వినికిడి. అన్ని జిల్లాలోనూ సిబ్బంది కొరత ఉన్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ కు ఈఈ లేదు. నియోజకవర్గాల వారీగా నెలకొన్న ఇబ్బందులపై ఎమ్మెల్యేలు అసంతృప్తి వెళ్ళబుచ్చుతున్నారు.సీఎంఓ లో ఆర్ అండ్ బి శాఖ అధికారి తీరుపై అధికార పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. గతంలో ఇంజనిర్లకు ఎక్సటేషన్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. కాని ఇప్పుడు రిటైర్డ్ అయ్యాక ఉన్నత పాదవి ఇచ్చి ఇలా శాఖను ఆగం చేస్తున్నారు. గడిచిన సారి ఎంపీ సర్కార్ ఐదు ప్రాజెక్టు లు అడిగితె నితిన్ గడ్కరి ఏకంగా ఏడు ప్రాజెక్టులు ఇచ్చారు అంటే అక్కడ అధికారుల పనితీరు అర్థం అవుతోంది.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు

ఏయేడు 20లక్షల మంది వస్తారని అంచనా

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



(మొదటి పేజీ తరువాయి..)

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనిని ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

హైదరాబాద్, సెప్టెంబర్22( వెలుతురు):

దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాల ఆదాయం కోల్పోతున్నాం. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు- కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

భువనగిరి, సెప్టెంబర్22( వెలుతురు):

జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోదీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గనుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు- సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీసీసీ దొనకొండ నళిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ౹ు సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ౹ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో వ్యవసాయ, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ-తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువుల రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషిన్లు వంటి వస్తువులపై కూడా ఏ౹ు తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు

హైదరాబాద్, సెప్టెంబర్22( వెలుతురు):

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

హైదరాబాద్, సెప్టెంబర్22( వెలుతురు):

కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల కోసం ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్య్రానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# దమ్ముంటే బిల్డర్లు, నాయకుల.. ఆక్రమణలు కూల్చండి

(మొదటి పేజీ తరువాయి..)

డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు. గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గర నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పోగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉండా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీల్లో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఫైర్ అయ్యారు ఎంపీ ఈటల రాజేందర్. శంకర్ హిల్స్ లాంటి ప్రాంతాల్లో వంద కోట్ల ఎకరాల ఉన్న భూములను కబ్జా చేస్తే హైడ్రా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నల వర్షం కురిపించారు. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే హైడ్రా అధికారులకు మంచి జరుగదని హితవు పలికారు. గాజుల రామారంలోని పేదలు పరాయి వారు కాదని... పాకిస్తాన్, బంగ్లాదేశ్ వాళ్లా..?.. భారతమాత బిడ్డలు కాదా..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్లను కూలగొట్టడం ఆపాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడారు. గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవీ మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం.

అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్ట్ లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టే-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్జిబిషన్లు ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రిటీ-లతో మాట్లాడించి అన్నీ చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం ప్రభుత్వంగా అనుదించా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## హాట్ టాపిక్ గా కవిత వ్యాఖ్యలు

హైదరాబాద్ సెప్టెంబర్22( వెలుతురు):

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు.. మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావు గురించి ఆమె చేసిన ఆరోపణలు, అలాగే తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై వెల్లడించిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. హరీష్ రావుపై ఆరోపణలు. శనివారం మీడియాతో మాట్లాడిన కవిత, హరీష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారీ అవినీతి చోటుచేసుకుందని ఆమె నేరుగా ఆరోపించారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ప్రస్తావిస్తూ.. 2016లోనే నేను కేటీఆర్‌ను ఈ విషయంలో అలర్ట్ చేశాను, అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను అప్పుడే సమస్యలను చూపించానని, నిర్ణయాలు మాత్రం పూర్తిగా కేసీఆర్ పరిధిలోనే జరిగాయని అన్నారు. ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారనే విషయాన్ని కూడా గుర్తుచేశారు. హరీష్ రావుపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి విభేదాలు లేవని. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్పు మరే విషయంలోనూ నాకు ఆయనపై కోపం లేదు అని చెప్పి, తన విమర్శలు పూర్తిగా పరిపాలనా విధానాలకే సంబంధించినవని వివరించారు. కొత్త పార్టీపై కవిత వ్యాఖ్యలు. ఇటీవలి కాలంలో కవిత కొత్త పార్టీ స్థాపనపై చర్చలు ఎక్కువయ్యాయి. దీనిపై ఆమె క్లారిటీ- ఇస్తూ కొత్త పార్టీ పెట్టాలా లేదా అనే అంశంపై నేను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అని చెప్పారు. రాజకీయంగా తన తదుపరి అడుగులపై అన్ని వర్గాల వారితో చర్చలు జరుపుతున్నానని వివరించారు. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నాను.. బీసీ సమస్య నా మనసుకు దగ్గరైంది.. ప్రస్తుతం బ్రీ బర్డ్?ని.. నా ద్వారాలు తెరిచే ఉన్నాయి.. చాలా మంది వచ్చి నన్ను కలుస్తున్నారు.. నాతో టచ్?లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దది అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె తన తండ్రి కేసీఆర్ విధానాన్ని గుర్తు చేశారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారు. ప్రస్తుతం నేనూ అదే చేస్తున్నాను అని చెప్పారు. అంటే త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం కంటే, పరిస్థితులను సమీక్షించి తర్వాతే నిర్ణయం తీసుకుంటానని ఆమె అర్థం చేశారు. కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలేదని స్పష్టం. కవిత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాన్ని పూర్తిగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన నాకు అస్సలు లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేను కాంగ్రెస్‌లో ఎవరికీ అప్రోచ్ కాలేదు అని ఆమె స్పష్టంగా చెప్పారు. సస్పెన్షన్ అంశంపై వ్యాఖ్య. తండ్రి పార్టీ నుండి సస్పెండ్ అయిన తన పరిస్థితిని గుర్తుచేసుకుంటూ, తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేనే అని అన్నారు. ఈ వ్యాఖ్య ద్వారా కుటుంబ రాజకీయ పరిణామాల్లో తనకు ఎదురైన కష్టాలను గుర్తు చేస్తూనే, ఆ అనుభవం తనను మరింత బలపరిచిందని సూచించారు. రాజకీయ పరిశీలన. కవిత తాజా వ్యాఖ్యలు రాజకీయ రంగంలో.. అనేక ప్రశ్నలను లేవనెత్తాయి. హరీష్ రావుపై అవినీతి ఆరోపణలు చేయడం ఒకవైపు బీఆర్ఎస్‌లో ఉన్న పాత విభేదాలను మళ్లీ తెరమీదకు తెచ్చింది. మరోవైపు కొత్త పార్టీ అంశంపై స్పష్టత ఇవ్వకుండా ఉండడం, ప్రజలతో, మీడియాతో చర్చల్లో తన ప్రాధాన్యతను నిలుపుకోవడానికి ఒక వ్యూహంగా కనిపిస్తోంది. మొత్తానికి, కవిత వ్యాఖ్యలు ఒక వైపు బీఆర్ఎస్‌లోని అంతర్గత రాజకీయాలను కదిలిస్తే, మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో తన స్వంత స్థానం ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్న సంకేతాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే నెలల్లో ఆమె తీసుకునే నిర్ణయాలు రాజకీయ సమీకరణాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.



## 25న డిఎస్సీ విజేతలకు నియామక పత్రాలు

### డిప్యూటీ సీఎం పవన్‌ను ఆహ్వానించిన లోకేశ్

అమరావతి,సెప్టెంబర్22( వెలుతురు):

డీఎస్సీ విజేతలకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీ-చర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.



# జీఎస్టీ 2.0 బిజెపి కొత్త మోసం...

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు. డా.రేఖా బోయలపల్లి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
కాంగ్రెస్ ప్రతిపాదించిన సింపుల్ జీఎస్టీని వదిలేసి, బీజేపీ దేశంపై లి"గబ్బర్ సింగ్ ట్యాక్స్"లిను మోపిందని, జీఎస్టీ 2.0 తో బిజెపి మోసం చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు. డా.రేఖా బోయలపల్లి తెలిపారు. ఈ మేరకు సోమవారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందులో విశేషాలు ఏంటంటే... 9 స్లాబులతో ప్రజల జేబులు ఖాళీ చేసింది. ఎనిమిదేళ్లలో 55 లక్షల కోట్లు వసూలు చేసింది. ఇప్పుడు కేవలం 2.5 లక్షల కోట్లు ఇచ్చి "పొదుపు పండుగ" అని నాటకం ఆడుతోంది. ఇది సంస్కరణ కాదు – ప్రజల గాయాలపై బ్యాండ్ ఎయిడ్ మాత్రమే. చిన్న వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి భారంతో నలుగుతూనే ఉన్నారు.రాష్ట్రాలకు రావలసిన న్యాయమైన పరిహారాన్ని కూడా బీజేపీ అడ్డుకుంటూనే ఉంది. అని విమర్శించారు. బీజేపీ జీఎస్టీ గబ్బర్ సింగ్ ట్యాక్స్, ప్రజలపై భారాల కొండ. కాంగ్రెస్ సింపుల్ జీఎస్టీ సులభమైన పన్ను, న్యాయమైన భారము, ఆర్థిక బలపాటు. ప్రజల డబ్బుతో జూదం ఆడే బీజేపీని నిలదీయాలి. ప్రజల ఆర్థిక భవిష్యత్తును కాపాడే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందన్నారు.

# "మీరు ఏమిచ్చారు అమ్మానాన్న మాకు..!"

మీరు ఏమిచ్చారు అమ్మానాన్న మాకు..?
అని అడిగే ఈ తరానికి
సమాధానం చెప్పాలంటే
హృదయం రాలిపోతోంది నాన్న..!

జన్మనిచ్చి పెంచినందుకే కాదు,
ప్రతి ఊపిరి మీకోసమే వదులుకున్నాం,
ప్రతి అడుగులో మీ వెన్నంటే ఉండాలని
చెమట చిందించాం..!

భూమి ఉందని అమ్ముకోలేదు,
కాపాడి నిలబెట్టాం,
బ్యాంకుల్లో కుదువ పెట్టి చదివించాం, పెద్ద పెద్ద డిగ్రీలు తెప్పించాం. అయినా చివరికి
అడిగేది ఒక్క మాటే
"మీరు ఏమిచ్చారు నాన్న..?"

పెదవి ఎండకముందే ఆహారం పెట్టాం,
పాదం గాయపడకముందే రక్షించాం, రాత్రి
నిద్ర లేకుండా
మీ భవిష్యత్తు రాశాం,
మా కలలు చిదిమేసి
మీ కలలకు పునాది వేశాం.

మీరే మాకు రేపు అనుకున్నాం,
మీరే కాపాడతారని నమ్ముకున్నాం, కానీ
మేము వృద్ధులమయ్యే సరికి మమ్మల్ని
ముక్కలుగా పంచేసి ఒక నెల అమ్మ దగ్గర,
ఒక నెల నాన్న దగ్గరు
అని వాటాలు వేసుకుంటారా పిల్లలూ..?

బుక్కెడు అన్నం పెట్టి
మాకు గౌరవం చూపకుండా
అవమానపు చూపులు విసురుతారా..?
మా చేతుల వణుకు,
మా కాళ్ల తడబాటు చూసి
ఎప్పుడు చస్తారో అని
గోడచాటు మాటలు మాట్లాడతారా..?

మా శ్రమ, మా ఆస్తి,
మా వదిలేసిన యవ్వనం,
మా కన్నీటి విలువ,
మా కలల ప్రతిఫలం
అన్నీ మేమే మీకిచ్చాం.

కష్టపడిన చెమటతో
ఇల్లు కట్టాం, పొలాలు దాచాం,
నిద్రపోని రాత్రులతో
మీ చదువులకు వెలుగు వేశాం. అయినా
అడగొచ్చా..?
మా శవయాత్రలో
"నాన్నా అమ్మా ఏమిచ్చారు?" అని
మాటలతో మమ్మల్ని కించపరచగలరా..?

ప్రతి ఆస్తి కన్నా
మేమిచ్చింది ప్రేమ,
ప్రతి బంగారం కన్నా
మేమిచ్చింది స్నేహం,
ప్రతి లోకం కన్నా
మేమిచ్చింది జీవితం.

ఈ కృతఘ్నుతను మేము ఊహించలేదు,
ఈ నిర్లక్ష్యాన్ని మేము కోరలేదు, మాకు
కావలసింది ఆస్తి కాదు, ఆశ్రయం
మాత్రమే.
మాకు కావలసింది డబ్బు కాదు, దయ
చూపే మీ కళ్లే.

ఒక గ్లాసు నీళ్లు అడిగినా
ఆశతో మేము ఎదురుచూస్తాం,
మీ చేయి పట్టుకుని
ఒక్క చిరునవ్వు ఇచ్చినా
దానిలో మాకు పరమానందం.

కానీ మీరు మాత్రం
"మా నాన్న ఏమిచ్చాడు..?"
"మా అమ్మేమిచ్చింది..?"
అని ప్రశ్నిస్తే
మా హృదయం గాయమవుతుంది.

జవాబు ఒక్కటే పిల్లలూ
మా జీవితం మొత్తం
మేమే మీకిచ్చాం..!
మా ఊపిరి చివరి బొట్టువరకు
మీకోసమే ఇచ్చాం..!

ఆశయం ఇదొక్కటే గుర్తుంచుకోండి–
ఈ లోకంలో మాకు దిక్కు మీరు, మా
శవయాత్రలో కూడా మాకు గౌరవం మీరు,
మా మృతికి తర్వాత కూడా
మాకు స్మృతి మీరు.

మీరు అడిగే మాట
మాకు శాపంలా కాకుండా,
మా సేవకు కృతజ్ఞతగా మారాలి.

మా త్యాగం చిన్నచూపు కాకుండా,
మా ప్రేమకు సాక్ష్యంగా నిలవాలి.

"మీరు ఏమిచ్చారు అమ్మానాన్న మాకు..?"
అని కాదు పిల్లలూ
"మీరు ఏమివ్వలేదమ్మానాన్న మాకు..!"
అని చెప్పే రోజే
మా ఆత్మలకు శాంతి లభిస్తుంది..!



మన్నారం నాగరాజు.

# ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ

– ఏనుగు నరసింహా రెడ్డి





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో రెండవ రోజు అటుకుల బతుకమ్మతో సందడిగా సాగాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఘనంగా నింపి పాటలు పాడుతూ ఆడిపాడారు. సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ వేడుకలో మహిళల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో బాలబతుకమ్మ, పాటలు, నృత్యాలతో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. మహిళలతో పాటు చిన్నారులు, కళాకారులు, విద్యార్థులు బతుకమ్మ చుట్టూ ఆడుతూ వాతావరణాన్ని మరింత రంజింపజేశారు. ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణకు మాత్రమే సొంతమైన పండుగలు బతుకమ్మ, బోనాలు అని గుర్తుచేశారు. తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ అని డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి బలాచారి, భాషా సాంస్కృతిక శాఖ ఫీల్డ్ ఆఫీసర్ పి.నర్సింహులు, సూపరింటెండెంట్ కె. ప్రసాద్ బాబు, జే. శ్రీనివాస్, హేమలత, సరోజినీ, స్రవంతి, రవి,లతో పాటు భాషా సాంస్కృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో అమ్మవారి దీక్ష స్వీకరించన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:**

# వికసిత్ భారత్ -మై భారత్ ఏ 2047 అంశంపై చిత్రకళా పోటీలు... ఉత్సాహంగా పాల్గొన్న చిత్రకారులు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
సేవా పర్వ్ 2025లో భాగంగా సాలార్ జంగ్ మ్యూజియం, సాంస్కృతిక వనరలు–శిక్షణ కేంద్రం (సీసీఆర్టీ) సంయుక్తంగా "వికసిత్ భారత్ – మై భారత్ ఏ 2047" అనే అంశంపై సోమవారం చిత్రలేఖన శిబిరాన్ని నిర్వహించింది. చిత్రలేఖనం శిబిరంలో 500 మందికి పైగా యువ కళాకారులు పాల్గొన్నారు. భారతదేశ భవిష్యత్తు దృష్టికోణాన్ని యువ కళాకారుల కళాత్మక భావనల ద్వారా వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సేవా పర్వ్ 2025: వీక్షిత్ భారత్ కే రంగ్, కాలా కే సంగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం.. 2047 నాటికి దేశం ఎలా ఉండాలనే దానిపై యువ కళాకారులు చిత్రలేఖన రూపంలో వ్యక్తపరచేందుకు ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు సహా తెలంగాణ,



ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 500 మందికి పైగా కళాకారులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాలార్ జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ఫ్రాన్సిస్, ఐఏఎస్, సీసీఆర్టీ అధికారులు,



ప్రాంతీయ అధికారి శ్రీమతి సౌందర్య కౌశిక్, సాలార్ జంగ్ మ్యూజియం ప్రదర్శన నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు. బహుమతులు, విజేతల జాబితాను, నగదు బహుమతులనూ త్వరలో ప్రకటించనున్నారు.

# టీ వర్క్ హైదరాబాద్ లో స్విచ్ ఇకో సస్టైనిబిలిటీ ఆన్ వీల్స్ (బిల్ట్ ఇన్ తెలంగాణ ఫర్ ది వరల్డ్) హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ మొబైల్ వెహికిల్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
67 లక్షల రూపాయల తో 18 స్టార్టప్ కంపెనీలు కలిసి సస్టైనిబిలిటీ ఆన్ వీల్స్ మొబైల్ వెహికిల్ రూపొందించారు.. ఈ మొబైల్ వాహనం ద్వారా పేపర్లు, పాలిథిన్ కవర్లు , ప్లాస్టిక్ వ్యర్థాలు ,ఈ వెస్టేజెస్,మెటల్ వ్యర్థాలు , తాగిపడేసిన సిగరెట్ ముక్కలు ,శానిటరీ ప్యాడ్స్, టెక్స్ టైల్ వ్యర్థాలు ,కంపోస్టేబుల్ వ్యర్థాలను తీసుకొని వేరెవరు యంత్రాల ద్వారా రీసైక్లింగ్ జరుపుకుని తిరిగి వాడుకోవడానికి ఉపయోగపడేలా రూపొందించారు.. కార్యక్రమంలో సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్ ,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు, సస్టైనిబిలిటీ ఆన్ వీల్ రూపకర్త అక్షయ్, టి వర్క్ ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ , రాజేష్ ,జిల్లా మహిళా సమైక్య






సంఘం అధ్యక్షురాలు రేణుక ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సస్టైనిబిలిటీ ఆన్ వీల్ కార్యక్రమం అప్పటి జిల్లా కలెక్టర్ ఇప్పుడు మేడ్చల్ కలెక్టర్ గా ఉన్న మను చౌదరి తన ఆలోచన నుండి వచ్చింది..వారికి అభినందనలు.. ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి దానిని రీసైక్లింగ్ చేయాల్సిన అవసరముంది.. హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ వెహికిల్ ద్వారా ప్లాస్టిక్ , పాలిథిన్, ఈ వెస్టేజెస్, శానిటరీ ప్యాడ్స్ తదితర వ్యర్థాలను తిరిగి వాడుకునేలా రీసైక్లింగ్ జరుగుతుంది.. రాష్ట్రంలో మొదటి సారి మా హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ప్రారంభించుకుంటున్నాం.. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దాలి ప్లాస్టిక్ వాడడం వల్ల క్యాన్సర్ ,గర్భ సంబధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.. హుస్నాబాద్ లో ప్లాస్టిక్ వాడకుండా 284 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.. 13 రకాల వస్తువులు 500,400,300 కిట్స్ అందించాం.. నియోజకవర్గంలో ఎక్కడ ఫంక్షన్ ఉన్న ప్లాస్టిక్ వాడకుండా స్టీల్ వాడేలా చర్యలు తీసుకుంటున్నాం.. దీనిని స్టీల్ బ్యాంక్ ను గవర్నర్ ప్రారంభించారు.. హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉన్న 300 టీ స్టాల్ లకు స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం 18 స్టార్టప్ లు సస్టైనిబిలిటీ ఆన్ వీల్ ను తయారు చేశారు..వారికి అభినందనలు.. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి గారి వద్దకు మిమ్మల్ని తీసుకుపోయి ఇది ప్రారంభిస్తాం ప్రభుత్వం ఎన్ని చేసిన ప్రజల సహకారం కావాలి పర్యావరణాన్ని కాపాడడానికి పెద్ద ఎత్తున మొక్కల పెంపకం జరగాలి.. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి అందరూ కలసికట్టుగా ముందుకు రావాలి.. వర్షాలు పడినప్పుడు ప్రతి చుక్క కాపాడుకునేలా వాటర్ హార్వెస్టింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం బిల్డర్స్ నిర్మాణాలు జరిగేటప్పుడు కచ్చితంగా వాటర్ హార్వెస్టింగ్ పాయింట్ నిర్మించాలి 547 %ఎత్రీస% వాటర్ ప్రభుత్వం అందిస్తుంది..గోదావరి ,కృష్ణ , సింగూరు,మంజీరా నుండి నీరు ఇస్తుంది వేసవికాలం లో ఇబ్బందులు వస్తున్నాయి గ్రౌండ్ వాటర్ కాపాడుకోవాలి..

# ఎస్సీ అభివృద్ధి శాఖలో 1,392 పోస్టుల కొనసాగింపుకు ప్రభుత్వ ఆమోదం

## విద్యార్థుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి మరో ముందడుగు

## ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వివిధ కేటగిరీలకు చెందిన మొత్తం 1,392 పోస్టులకు ఒక సంవత్సరం పాటు (01.04.2025 నుండి 31.03.2026 వరకు) సేవలను కొనసాగిస్తూ GO Rt. No.1450 ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని హాస్టళ్లు, ప్రీ – మెట్రిక్, పోస్ట్ – మెట్రిక్ వసతిగృహాలు, ప్రత్యేక న్యాయస్థానాలు, జిల్లా కార్యాలయాల్లో సేవలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "ఈ జీ.ఓ. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి సాక్ష్యం. హాస్టళ్లలో సిబ్బంది లోటు భర్తీ కావడంతో విద్యార్థుల వసతి, ఆహారం, విద్య, భద్రత అన్ని రంగాల్లో నాణ్యత పెరుగుతుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నాయి. మా లక్ష్యం ఒక్కటే – ప్రతి ఎస్సీ విద్యార్థి మంచి వాతావరణంలో చదువుకోవాలి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఈ పోస్టుల కొనసాగింపు ద్వారా ఆ దిశగా మరో ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం సమాజంలోని అణగారిన, బలహీన వర్గాల శ్రేయస్సు, భవిష్యత్తు నిర్మాణం కోసం. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విజయపథంలో ముందుకు సాగాలి." అని మంత్రి గారు స్పష్టం చేశారు.



ముఖ్యాంశాలు
మొత్తం 1,392 పోస్టుల కొనసాగింపుకు ప్రభుత్వ అనుమతి. ఇందులో – 11 కాంట్రాక్టు, 197 పార్ట్‌టైం, 1,184 అవుట్‌సోర్సింగ్ సేవలు. అన్ని పోస్టులు ఎస్సీ అభివృద్ధి కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేయనున్నాయి. సంక్షేమ వసతిగృహాల్లో అవసరమైన సిబ్బంది అందుబాటులోకి రానున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వసతి, సంరక్షణకు మెరుగైన అవకాశం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. వేతన చెల్లింపులు IFMIS-DBT మోడ్‌లో పారదర్శకంగా జరుగుతాయి. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా చెల్లింపులు. కొత్త కాంట్రాక్టులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కుదుర్చబడతాయి. తాత్కాలిక నియామకాలేమీ లేకుండా సమర్థవంతమైన వ్యవస్థ. జిల్లా కార్యాలయాల్లో సిబ్బంది లోటు భర్తీ అవుతుంది. ప్రీ – మెట్రిక్, పోస్ట్ – మెట్రిక్ హాస్టళ్లు మరింత బలోపేతం అవుతాయి. ప్రత్యేక విభాగాలకు అవసరమైన సిబ్బంది అందుబాటులోకి రానున్నారు. హాస్టళ్ల పనితీరు మరింత జవాబుదారీతనంతో సాగుతుంది. క్రమబద్ధమైన వేతన చెల్లింపులు ఉద్యోగుల్లో నమ్మకం పెంచుతాయి. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే వాతావరణం ఏర్పడుతుంది. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సుపై అంకితభావంతో పనిచేస్తోంది. సంక్షేమ పథకాల అమలులో సమగ్ర కసరత్తు. అన్ని నియామకాలు పారదర్శక పద్ధతుల్లోనే జరగనున్నాయి. ఎస్సీ విద్యార్థుల కోసం ప్రభుత్వం చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. సిబ్బంది నియామకాలతో హాస్టళ్ల నిర్వహణలో సమర్థత పెరుగుతుంది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఈ జీ.ఓ. మరో కీలక మైలురాయి. సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ దృక్పథానికి ఇది ప్రతిష్టాత్మక ముందడుగు.

# సంపాదకీయం.. తెలంగాణ పూల జాతర !



తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు.ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్దాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మి దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మి స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి దప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది. ఈ బతుకమ్మ పండుగ వర్షాకాలం చివరలో, శీతాకాలం తొలిరోజుల్లో ప్రతియేటా దర్శన మిస్తుంది.

## ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

**- యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఇవో**

**విజయవాడ,సెప్టెంబర్22( వెలుతురు):**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు- కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు- ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.




## భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి

**వరంగల్,సెప్టెంబర్22( వెలుతురు):**
వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు గనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి దర్శనానికి అనుమతించారు. నవరాత్రులను పురస్కరించుకొని వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రాకతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

**- తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు**

**- భారీగా తరలివచ్చిన భక్తులు**

**విజయవాడ,సెప్టెంబర్22( వెలుతురు):**
వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్య్రం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్య్రం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది. భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ. నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.



## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

### వేడుకగా ఉత్సవాలు ప్రారంభం

### చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ

**నిర్మల్,సెప్టెంబర్22( వెలుతురు):**
ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుం టున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.



## 97 లక్షల రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో సి సి రహదారి నిర్మాణం



**కంటోన్మెంట్ వెలుతురు 22 సెప్టెంబర్:**



బొల్లారం వార్డు 8 లోని గంగపుత్ర సంఘం కార్యాలయం నుంచి కార్గిల్ వార్ రామచంద్ర స్టాట్యూ వరకు స్టేట్ గవర్నమెంట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ 97 లక్షల రూపాయలతో వేయనున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్ గారితో కలిసి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. భూమిపూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రోడ్డు ఏళ్ళనుంచి నిర్లక్ష్యానికి గురైందని, స్టేట్ గవర్నమెంట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ 97 లక్షల రూపాయలతో చేపడుతున్న ఈ రహదారి నిర్మాణం వల్ల ఈ ప్రాంత వాసులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని, మరిన్ని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కదిర్వన్, బాలరాజు,రామ్, శ్రీనివాస్,ప్రేమ్,హయత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కోటిలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన పల్లె డాక్టర్స్



**బషీర్ బాగ్ వెలుతురు 22 సెప్టెంబర్:**

ఆరోగ్య తెలంగాణ కోసం పని చేస్తున్న తమ సమస్యల పరిష్కారించాలని పల్లె దవాఖాన వైద్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోఠి లోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో తమను నియమించారని పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఉన్న మూడు వేల పల్లె దవాఖాన లలో తాము పని చేస్తూ , ఒక్కొక్క వైద్యుడు ఐదు గ్రామ పంచాయితీ లలో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. తమపై పని భారం ఉన్నప్పటికీ గ్రామాలలో ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. అయితే రోగులు , వారికి అందించిన సేవల వివరాలను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలంటూ , అధికారులు తమ పై మరో భారాన్ని మోపుతున్నారని వాపోయారు. తాము వైద్యులమని , డేటా ఎంట్రీ ఆపరేటర్లము కాదని తెలిపారు. తమపై ఈ అదనపు భారాన్ని తొలగించి , తమ అందిస్తున్న 40 వేల జీతాన్ని 65 వేలకు పెంచాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వైద్యులు హెచ్చరించారు. పట్నం రవికుమార్ అరుణ్ కుమార్ వెంకన్న డాక్టర్ కుమార్ డాక్టర్ పల్లవి సింధుజ సుప్రియ విశ్వనాథ్ రామస్వామి పాల్గొన్నారు

## దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 22 వెలుతురు:**

డివిజన్ లోని ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ సుమిత్ర నగర్ లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కార్పొరేటర్ మొదటి రోజు అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని నాగదేవత దేవాలయం నుండి పట్టు వస్త్రాలు తీసుకొని అమ్మ వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలు పేదలకు మేలు: పురందేశ్వరి

**రాజమహేంద్రవరం,సెప్టెంబర్ 22( వెలుతురు):**

జీఎస్టీ సంస్కరణలు పేద మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక దేవీచౌక్‌లో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- చెప్పారు. దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనంద దాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి, ప్రజలకు మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- ఆమె తెలిపారు.

## ఆరుట్ల గ్రామంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు





**మంచాల వెలుతురు సెప్టెంబర్ 22:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి కాలనీలో ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరా సందర్భంగా ఆదివారంరాత్రి వేణుగోపాలస్వామి భజన మండలి దుర్గామాత మడపం ముందు బతుకమ్మలు పెట్టి b భారీ వర్షం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేకుండా మహిళలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు రాత్రి12గంటల వరకు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో వేణుగోపాలస్వామి కాలనీ మహిళలు వేణుగోపాలస్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో వ్యాయామశాల ప్రారంభోత్సవం

**-ఆరోగ్యమే మహా భాగ్యం ప్రతి యువకుడు వ్యాయామం చేయాలి**

**- మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్22:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జీవన ఉపాధి కోసం మహమ్మద్ గాలబ్ కుమారులు జాంగిర్ గఫార్ ఏర్పాటు చేసుకున్న వ్యాయామశాలను గ్రామ పెద్దలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆరుట్ల కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ కలిసి మాట్లాడుతూ యువకులు వ్యాయామం చేయడానికి జిమ్ కు వెళ్లాలి అంటే పట్టణ ప్రాంతాలకు వెళ్లి వ్యాయామం చేసేవాళ్ళు ఆరుట్ల గ్రామంలో వ్యాయామశాల ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు గ్రామంలోని ప్రతి యువకుడు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి అన్నారు ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్లమనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా వ్యాధులు మన దరిచేరవు ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు యువకులు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం గంటసేపు వ్యాయామం చేయాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండి మశరీరాన్ని ఆరోగ్యంగా ఉంచకోవాలన్నారు మనం ఏమి చేసినామన శరీరం కోసం మన ఆరోగ్యం మంచి గా ఉంచుకోవడానికి అని అన్నారు, ఆరోగ్యమే మహాభాగ్యం ఆరుట్ల గ్రామంలో వ్యాయామశాల ఏర్పాటు చేసిన నిర్వాహకులు మహమ్మద్, గఫార్, పెద్దలు అభినందించారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మైనార్టీ నాయకులు యూసుఫ్,అలీ ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి సలాం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జానీపాషా రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్ ఎల్ యాదయ్య గౌడ్ సిపిఎం పార్టీ నాయకుడు పుల్లగల్ల గోపాల్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖఅ ధ్యక్షుడు పున్నాం రాము గ్రామపెద్దలు వెదిరె రమణరెడ్డి గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, చిందం జంగయ్య వెదిరె సికిందర్ రెడ్డి బహుదూ ర్, అనిల్ రాజు దుసారి రమేష్ గౌడ్ డి వెంకన్న డి రాజు జి విద్యాసాగర్, కోరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సేవా పక్వాడ్ లో భాగంగా స్వచ్ఛ భారత్

**- బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్**





**యాచారం వెలుతురు సెప్టెంబర్ 22:**

మన ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ కార్యక్రమలలో స్వచ్ఛాభారత్ కార్యక్రమం కూడ ఒకటి,ఇట్టి కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున యాచారం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వాటర్ ట్యాంక్ పరిసరాలలో శుభ్రం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్,నారిమల్ల రమేష్,గొరిగే బీరప్ప, పుప్పాల శాంతి కుమార్,నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి,పల్లపు రవి, పల్లపు విజయ్, జపాలా శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.


## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ను కలిసిన కల్లుగీత కార్మిక సంఘం


**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**



కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజున రవీంద్ర భారతిలో ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, లికల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీది జంగన్న గౌడ్ తదితరులు. వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందువలన గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని. ప్రమాదానికి గురైన వారికి గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా డబ్బులు 12 కోట్ల 60 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా నందనం లో నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమను ప్రారంభించాలని, 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులందరికీ పెన్షన్ అమలు చేయాలని, చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని , నూతన గ్రామపంచాయతీలలో కొత్త కల్లు షాపులు మంజూరు చేయాలని, అర్హులైన వారికి కొత్త లైసెన్సులు ఇవ్వాలని, మద్యం షాపు టెండర్ల లో 25 శాతం సొసైటీలకే ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని మంత్రి జూపల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్ యాద గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు... కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...





**కూకట్ పల్లి సెప్టెంబర్ 22 వెలుతురు :**

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను ఆదివారం సాయంత్రం కూకట్ పల్లి గ్రామం, వివేకానంద నగర్ డివిజన్ లలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు హాజరై స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాలనీ, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం రోజున బోర్ కుంటలోని యుపిహెచ్సిలో వివిధ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ లో జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్, గైనకాలజీ, సైకియాట్రిక్స్, ENT, డెంటల్ మరియు ఇతర సంబంధిత డాక్టర్లతో ప్రజలకు ఉచిత పరీక్షలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఇచ్చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**

## అగ్రసేన్ మహారాజ్‌కు సిఎం నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్ 22( వెలుతురు):**

శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా..ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. బంజారాహిల్స్ రోడ్ నెం.12 లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎం ఎల్ ఏ దానం నాగేందర్ తదితరులు హాజరయ్యారు.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**

**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్22( వెలుతురు):**

ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐఞూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఉప్పల వెంకటేష్ చేయూత



**వెలుతురు,కల్వకుర్తి సెప్టెంబర్ 22 :**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని నుచ్చు గుంట తండాకు చెందిన గిరిజన (లంబాడ) ఆడబిడ్డ వర్త్యావత్ యశస్విని నాయక్ నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీటును సాధించడం పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. గిరిపుత్రికలైన ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతో షమని కల్వకుర్తి నియోజకవర్గంలో యశస్విని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ఉన్నత ఉద్యోగంలో రాణించాలని కోరుతూ తన చదు వుకు తన వంతుగా రూ.15,000/- వేల ఆర్థిక సహాయాన్ని ఉప్పల వెంకటేష్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సిద్ధమోని రమేష్ గౌడ్, రాములు నాయక్ తదితరులు పా ల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 22 :**
కల్వకుర్తి నియోజకవర్గంలోని మార్చాల గ్రామంలో కంకల చిన్నయ్య అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయాన్ని మార్చాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షు లు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కడల సంతోస మల్లే శ్, విజయ డైరీ అధ్యక్షులు కంకల శ్రీశై లం,మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూ త్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, తాండ్ర తిరుపతయ్య , మార్చాల ఆంజనే యులు, యువనాయకులు కడల శివ, అల్లుడు కృష్ణ ,కుటుంబ సభ్యులు కంకల బాల మల్లయ్య , కంకల శివ తదితరులు పాల్గొన్నా రు.
చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

# చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 22:**
మునుగోడు మండల కేంద్రంలోని చేనేత కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదు. ప్రభుత్వం వెంటనే కార్మికుల అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులు జమచేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చేనేత వృత్తి నడవక అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత భరోసా కార్మికునికి 18వేలు అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పతకాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్,మునుగోడు పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు,పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము,మాజీ అధ్యక్షులు సింగం గిరి, మరియు సింగం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునుగోడు కు మందకృష్ణ మాదిగ రాక



**మునుగోడు,సెప్టెంబర్ 22 (వెలుతురు):**
వికలాంగులు,చేయూత దార్ల పెన్షన్ల పెంపును డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించనున్న సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్ మాదిగ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు వికలాంగులకు నెలకు రూ.4000 ఉన్న పెన్షన్ రూ.6000,అలాగే వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ.4000 పెంచుతామని ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం నేడు పి.ఆర్.ఆర్ గార్డెన్ లో జరిగే సమావేశానికి అన్ని గ్రామాల వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,గీత కార్మికులు,చేనేత కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విహెచ్పిఎస్ నాయకులు దొమ్మాటి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందుల మల్లేష్ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు పందుల సంపత్ మాదిగ, ఉపాధ్యక్షులు పందుల వెంకన్న మాదిగ,పట్టణ అధ్యక్షులు బోయపర్తి యాదయ్య మాదిగ, ఎర్ర సాని గోపాల్ మాదిగ,పందుల పర్వతాలు మాదిగ,పోలే రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైన అప్పం సురేందర్

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 22**



రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీ సభ్యులుగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మునిపంపుల(తుమ్మబావిగూడెం) గ్రామంకు చెందిన అప్పం సురేందర్ ఎన్నిక కావడం జరిగింది. 21వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలో ఎన్నికైనట్లు తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా,ఎన్నుకున్నందుకు ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్, వర్కర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తానని రవాణా రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఎం.వి యాక్టు బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,. రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైన సురేందర్ కు సీఐటీయు మండల నాయకులు గౌరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేశం అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్- విజయవాడ హైవే పై 17 బ్లాక్ స్పాట్స్, ఫ్లై ఓవర్లు నిర్మాణం

### రాష్ట్రంలోని పలు నూతన కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్డు, ఫారెస్ట్ క్లియరెన్స్ పలు అంశాలపై కూలంకషంగా చర్చ.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**



రాష్ట్రంలోని పలు రహదారులపై చర్చించేందుకు ఢిల్లీ నుండి వచ్చిన MoRTH, NHAI అధికారులతో సెక్రటేరియట్ లో సమావేశమైన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సీఎంతో సమావేశానికి ముందు MoRTH డైరెక్టర్ జనరల్(DG) వినయ్ కుమార్ రజావత్, NHAI మెంబర్ అనిల్ చౌదరి తో రాష్ట్రంలో పురోగతిలో ఉన్న పలు NHAI ప్రాజెక్ట్స్, పెండింగ్ రహదారులు,పలు ఫ్లై ఓవర్ల నిర్మాణం పై చర్చించిన మంత్రి హైదరాబాద్- విజయవాడ హైవే పై 17 బ్లాక్ స్పాట్స్,ఫ్లై ఓవర్లు నిర్మాణం, రాష్ట్రంలోని పలు నూతన కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్డు, ఫారెస్ట్ క్లియరెన్స్ పలు అంశాలపై కూలంకషంగా చర్చ. సమావేశంలో పాల్గొన్న రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, NHAI, MoRTH అధికారులు కృష్ణ ప్రసాద్, శివశంకర్, ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్, జయ భారతి పలువురు అధికారులు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 22**
అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు., శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో మీ జీవితంలో సంతోషం, ఆనందం, శ్రేయస్సు నిండాలని కోరుకుంటూ ప్రజలందరికీ దేవి నవరాత్రుల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు..

## డివైడర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

**జడ్చర్ల,సెప్టెంబర్ 22( వెలుతురు):**
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ జాతీయ రహదారిపై రాజాపూర్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. డ్రైవర్ నిద్రమత్తులో జారుకోవడంతో కారు డివైడర్ ను ఢీకొని అనంతరం మరో కారుపై ఎగిరిపడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. మృతులు వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

# సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు




**హైదరాబాద్ సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ఏం జరగబోతోంది? ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతవరకు వచ్చింది? మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా మారిందా? ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెయ్యబోతోంది? ఈ కేసును సీబీఐకి ఇవ్వనుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ నుంచి సీబీఐకి మరో కేసు బదిలీ కానుందా? ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించింది సిట్. సీబీఐ రంగంలోకి దిగితే వేగంగా దర్యాప్తు జరగడం ఖాయమని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేయడంతో అధికారులు సహకరించలేదని, అదే సీబీఐ అయితే కచ్చితంగా ఈ కేసు కొలిక్కి వస్తుందని అంటున్నారు. దీనిపై ఈ వారం లేకుంటే వచ్చేవారంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే అప్పటి ప్రభుత్వ పెద్దలకు కష్టాలు తప్పవని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో జడ్జిలు, రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. చాలామంది సిట్ ముందుకు వచ్చి చెప్పాల్సినవన్నీ చెప్పారు. ఇప్పుడు ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఓపెన్ గా చెబుతున్నారు. అదే సీబీఐకి అప్పగిస్తే ఏ సమస్యా ఉందని కొందరు అధికారుల మాట.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐకి అప్పగించవచ్చని అంటున్నారు. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకోవడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. దీనిపై నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం మొదలైంది. ఈ కేసులో సీబీఐ దిగితే పార్టీ పనైపోయినట్టేనని అంటున్నారు. రానున్నరోజుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసుపై ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందో చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి సీబీఐకి మరో కేసు! ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించిన సిట్. కేసుకు సంబంధించి పలువురిని విచారించిన సిట్. ఇప్పటికే కాళేశ్వరం కేసుని సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

# రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో...

**నల్గొండ సెప్టెంబర్ 22( వెలుతురు):**



కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్క్యులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు.నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

### నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

**రాయ్‌పూర్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ- ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

# టెట్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన తపస్

**- కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసి పరిష్కరిస్తానని హామీ...**





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
సోమవారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ని మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కలిసి ఉపాధ్యాయ కు సంబంధించి టెట్ పై కేంద్ర విద్యా శాఖ మంత్రి గారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు,నవాత్ సురేష్ విజ్ఞప్తి చేశారు. 01-09-2025 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసిన విషయం అత్యంత ఆందోళన కలిగిస్తోందని 2009 RTE చట్టం, 2010 %చీజుజు% నోటిఫికేషన్ ప్రకారం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు టెట్ నుండి మినహాయింపు పొందాలి. ఈ హక్కును విస్మరించడం వలన రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వపరంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, లేనిచో అమైన్మెంట్ చెయ్యాలని, సమస్యను తొందరగా పరిష్కరించాలని కేంద్ర మంత్రివర్యులను కోరడం జరిగింది.

# సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**- విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**- ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి.**

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:**




సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘ చాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే



స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ , మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

**విజయవాడ,సెప్టెంబర్22( వెలుతురు):**
ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు- చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు-లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.

# అట్టహాసంగా నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభం

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 22 :**
నారాయణఖేడ్ పట్టణ ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజం నారాయణి మెగా షాపింగ్ మాల్ తన మూడవ బ్రాంచ్ జోగిపేట పట్టణంలోని మెయిన్ రోడ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ



ప్రముఖ సినీ నటి నాగదుర్గతో కలిసి సోమవారం గణపతి పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందుతూ కస్టమర్లకు క్వాలిటీ బట్టలను డిస్కౌంట్ రేట్లలో,మంచి ఆఫర్లు అందుబాటులో ఉంచారని నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ



సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులు అనంతం అండ్ బ్రదర్స్ మాట్లాడుతూ జోగిపేట నియోజకవర్గ ప్రజల పెళ్లిళ్లకు,వివిధ ఫంక్షన్లకు పండగలకు అన్ని రకాల వస్త్రాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని, కేవలం 999 రూపాయల కొనుగోలుతో ఒక కూపన్ ఏర్పాటు చేసి డిసెంబర్ 31 లక్కీ డ్రాలో బంపర్ డ్రా కింద మూడు రోనాల్డ్ క్విడ్ కార్లను కస్టమర్లకు అందుబాటులో ఉంచామని ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రారంభోత్సవంలో వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు,నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# "వందల కోట్లు ఖర్చైనా, మురుగునీటిలో మునిగిపోతున్న జహీరాబాద్!"

**- తక్షణమే సర్వే చేపట్టి మూసివేసిన మురికి కాలువలను గుర్తించి చర్యలు తీసుకోవాలి...**

**- వైరస్ వ్యాప్తి నివారణ కోసం చాల్లే మెడిసన్, స్ప్రేలు చేపట్టాలి...**

**- వెంటనే చర్యలకై జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి. రాములు నేత డిమాండ్...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
వందల కోట్ల రూపాయల ప్రభుత్వ వ్యయంతో నిర్మించబడిన జహీరాబాద్ పట్టణ మురికికాలువలు ఇప్పుడు ప్రజల జీవితాలను బాధించేదిగా మారాయని జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి. రాములు నేత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఒక పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొనిన వివరాల ప్రకారం, పట్టణంలోని ప్రధాన వీధుల్లో నిర్మించిన మురికికాలువలను స్థానిక బడాబడా వ్యాపారులు సీసీ బ్లాకులతో పూర్తిగా మూసివేసారని ఆరోపించారు. ఈ మూసివేత వల్ల మురుగు నీరు ఎటు వెళ్లక, నిలిచిపోయి నానా దుర్వాసనలు, దోమల ఉధృతి పెరిగిపోయిందని వెల్లడించారు. వర్షాకాలంలో కాలువలకి వెళ్లే మార్గం లేకపోవడంతో వర్షపు నీరు ప్రధాన రహదారులపై నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని రాములు నేత తెలిపారు. దుకాణాల యజమానులు దుకాణాల ముందు మట్టిని వేసుకుని ర్యాంపుల్లా మార్చడంతో, నీటి ప్రవాహం పూర్తిగా అడ్డుకుపోయినట్లు వివరించారు. "ఇది కేవలం మురుగు నీటి సమస్య మాత్రమే కాదు. ఇలాగే కొనసాగితే కరోనా తర్వాత మరో వైరస్ పట్టణాన్ని పట్టిపీడించే ప్రమాదం ఉంది," అంటూ ప్రజలలో వ్యాపిస్తున్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు. మురికికాలువల వద్ద చెత్తకుప్పలు పేరుకుపోవడం వల్ల ఊర పందులు, మూగజీవాలు, కుక్కలు వంటివి అక్కడే తిష్ట వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. "జహీరాబాద్ పట్టణం ప్రస్తుతం 'యధా రాజా తథా ప్రజా' అనే మాటను నిజం చేసేలా తయారైంది," అని వ్యాఖ్యానించిన రాములు నేత, మున్సిపల్ సిబ్బంది, కమిషనర్, ప్రత్యేక పాలన అధికారి తక్షణం ఈ అంశంపై స్పందించి చర్యలు తీసుకోవాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు.

# మనవాళలకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

**- కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది: పొన్నం**

**సిద్దిపేట,సెప్టెంబర్22( వెలుతురు):**
హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు-ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి తెలివి తేటలను మన దేశంలో పెట్టాలని కోరుతున్నాను.. ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ వేసి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారంతా తెలంగాణలో పెట్టు-బడులు పెట్టాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

**- అడ్డుకోబోయిన పోలీసులపై కార్మికుల దాడి**

**సూర్యాపేట,సెప్టెంబర్ 22( వెలుతురు):**
జిల్లాలోని పాలకీడు మండలం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. ఫ్యాక్టరీపై, అడ్డుకోబోయిన పోలీసులపై బిహార్ కూలీలు దాడి చేశారు. ఇటీవల కంపెనీలో ఓ బిహార్ కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణించాడు. దీంతో అతడి కుబుంబాన్ని ఆదుకోవాలని.. పరిహారం చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తోటి కార్మికులు కోరారు. అయితే కార్మికుల విన్నపాన్ని యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ విషయంపై పలుమార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కలిసి వినతి చేశారు కూలీలు. అయినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో బిహార్ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని ఫ్యాక్టరీపై దాడి చేశారు.. అంతేకాకుండా పరిశ్రమలోని అధికారులపైనా దాడికి పాల్పడ్డారు. ఫ్యాక్టరీ ఆఫీసు అద్దాలు ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. దాడికి పాల్పడుతున్న బిహార్ కూలీలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులతో కార్మికులు వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసులపై కూడా కార్మికులు దాడి చేశారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వి.. వాహనం ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపు రద్దుచేసి, ఆత్మహత్య చేసుకున్నటువంటి విద్యార్థికి న్యాయం చేయాలి

**- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్**

**- కళాశాల ముందు విద్యార్థికి న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేస్తున్న పోలీసులు**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 22:**
ర్యాగింగ్ భూతాన్ని అరికట్టడంలో విఫలమైనటువంటి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని,ఆత్మహత్య చేసుకున్నటువంటి విద్యార్థి సాయి తేజ కుటుంబానికి యాజమాన్యం న్యాయం చేయాలని, కళాశాలలో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నటువంటి ఇష్యులపై ఎంక్వయిరీ చేసి కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి వివిధ సంఘాల ఆధ్వర్యంలో సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ముందు ధర్నా చేస్తున్న నాయకులను అరెస్టు చేసిన పోచారం ఐటి కారిడార్ పోలీసులు. అరెస్ట్ అయిన విద్యార్థి నాయకులు....... జాజుల లింగంగౌడ్, భూపెల్లి నారాయణ, పూదరి హరీష్ గౌడ్, మద్దల సంతోష్ ముదిరాజ్, జక్కుల మధు యాదవ్, కాటం శివ, పెంచాలా సతీష్, భారీ అశోక్ యాదవ్, కొమ్మరబోయిన సైదులు యాదవ్, లింగంపల్లి నాగరాజ్, మామిడాల రవికుమార్, కేశ బోయిన మురళి...







# జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి జీవితాల్లో మార్పు...

**- దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి...**

**- దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయి, విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలి...**

**- ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి..**

**- మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుంది.**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 22:**
మోడీ ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని, వారి జీవితాల్లో మార్పు రానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జీఎస్టి పన్నుల తగ్గింపు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజరాబాద్ పట్టణ శాఖ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం చేపట్టింది. ఇట్టి ప్రోగ్రాంకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అన్నారు. జీఎస్టీ విషయంలో ఐదు పన్ను స్లాబులను రద్దుచేసి ఒక సరళమైన మూడు అంచల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జీఎస్టీ లో మార్పులు చేపట్టారని వివరించారు. జిఎస్టి సంస్కరణల కారణంగా నవరాత్రుల వేల నేటి నుంచి దేశంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషాలు రానున్నాయన్నారు. ప్రజలకు అనునిత్యం అవసరమయ్యే 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మార్చడం జరిగిందని , దీంతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలగనుందన్నారు. దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయని, విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు. ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని, దేశంలో తయారయ్యే వస్తువులను కొనాలని, స్వదేశీ వస్తువుల ను ప్రోత్సహించాలని , అప్పుడే దేశం అభివృద్ధిచెందుతుందన్నారు. మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఈదులకంటి రవీందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్ తిప్ప బత్తిని రాజు యాంసాని శశిధర్ సబ్బని రమేష్ కొడిమ్యాల పవన్ మోతె తిరుపతి కొండల్ రెడ్డి నీలం రవీందర్ తాళ్లపెల్లి దేవేంద్ర ఆవుల సదయ్య పున్నం తాళ్లపల్లి హరీష్ గుర్రం సంతోష్ చల్లూరి శ్రీధర్ యాట రాజేష్ ఖన్నా రావుల పున్నమి చందర్ మర్రి రవీందర్ తాళ్లపల్లి దేవేంద్ర నరేడ్ల చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

**- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి**

**- బోనస్ ప్రకటన సందర్భంగా సీఎం వెల్లడి**




**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచుకుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్. ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

## సింగరేణి ఓ ఉద్యోగాల గని

**- మీడియా సమావేశంలో భట్టి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ. 6,394 కోట్లు- ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## 26న రేవంత్ చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం - రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మ కుంటను రూ. 7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు- చేసింది. 1962-63 లెక్కల ప్రకారం ఇక్కడ 14 ఎకరాల 6 గుంటల్లో బతుకమ్మ కుంట ఉండగా, అప్పట్లో బఫర్ జోన్ తో కలిపి 16 ఎకరాల13 గుంటలు ఉండేది. క్రమంగా ఆక్రమణలకు గురికాగా, తాజాగా హైడ్రా నిర్వహించిన సర్వే ప్రకారం 5 ఎకరాల 15 గుంటలు ఉన్నట్లు- గుర్తించి ఈ స్థలంలో చెరువుని అభివృద్ధి చేసింది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఇక్కడే నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా హైడ్రా పనులు చేసింది. ఒకప్పటి బతుకమ్మ కుంటతో ప్రస్తుతం పోలిస్తే పూర్తిగా రూపురేఖలు మారాయి.

## కెటిఆర్‌తో ట్రిపుల్ ఆర్ బాధితుల భేటీ

**- స్థానిక ఎన్నికలు బహిష్కరించాలని పిలుపు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**



ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య దిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపం..మాజీ డీఎస్పీ నళిని

**హైదరాబాద్ సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణ ఉధ్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)రాసింది. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థ్రేటీస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు(= Blood cancer+ Bone Cancer) రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను. 2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన RA ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా



మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి. వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి. నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వివైపిఎస్ ( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది. ఇలాంటి తరుణంలో నేటి CM అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు. మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి. రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి . బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి. బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు. ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే ,నాకు సరైన , ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే . ..ఇంకా 3,4 పుస్తకాలు రచించాలని ,100 వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని.. ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం వివైపిఎస్ కు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను అని పేర్కొంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి. 2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు %-% పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యా యాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) %-% బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం



తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు. ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు - సంజయ్, పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి. రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్యేలను 'ప్రజల మండేట్‌ను ద్రోహం చేసినవారు'గా విమర్శిస్తున్నారు. ఉప ఎన్నికలకు డమాండ్ చేస్తున్నారు. మొత్తంగా ఈ పరిణామం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది, ఎందుకంటే పది సీట్లు కోల్పోతే అసెంబ్లీ మెజారిటీకి ప్రభావితమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని 'సాధారణ ప్రక్రియ'గా వర్ణించినప్పటికీ, ఎమ్మెల్యేలు న్యాయ సలహాలతో సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. బీఆర్ఎస్ వర్గాలు ఇది 'అనైతిక రాజకీయాలకు' బహిరంగత్వం అని వాదిస్తూ, ఈ కేసు తమ పార్టీకి మార్గదర్శకంగా మారుతుందని ఆశిస్తున్నాయి.

## ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

**- ఆస్పత్రుల మాటొకటి... సర్కారీ మరొకటి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**
తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి. ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరోగ్యశ్రీ సేవలపై ప్రభుత్వం స్పందిస్తూ కేవలం 13శాతం ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, మిగతా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం అందుతోందని అంటోంది. ఇలా విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం నెలకొంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చింది. పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో మొదలైన ఈ పథకం తరువాతి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, నేటికీ ఎదుర్కొంటూనే ఉంది. వైఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఆయన మరణం తరువాత రోశయ్య హాయంలో కొంతకాలం ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం కోసం అప్పట్లో ఈ పథకం కోసం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ 45 రోజుల్లోపే ప్రవేటు ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేసేవారు. అప్పట్లో ఐఎఎస్ అధికారి బాబు ప్రత్యేక చొరవతో ఆసుపత్రులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు. 2014 తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెరుగుతున్న వేతనాలు, ఆసుపత్రి నిర్వహణ వ్యయం దృష్టిలో పెట్టుకుని




ప్రతీ రెండేళ్లకోసారి రివ్యూచేసి , 20శాతం వైద్య సేవల ఖర్చు పెంచాలని ప్రవేటు ఆసుపత్రులు చేసిన వినతిని పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం , ఖచ్చితంగా పెంచుతామని హామీ ఇచ్చింది. అది మొదలు నేటి వరకూ ఒక్కసారి కూడా వైద్యసేవల ఖర్చు పెంపుపై కనీసం రివ్యూ చేసిన దాఖలాలు లేవు. 20శాతం కాదుకదా, పైసా కూడా పెంచిన పరిస్దితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఆరోగ్యశ్రీపై కనీసం ఒక్కటంటే ఒక్క సమీక్ష నిర్వహించలేదని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోపిస్తున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయిన నెట్ వర్క్ ఆసుపత్రుల సమస్యలు కనీసం పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడలేదంటున్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కొంత వరకూ నిధులు విడుదల చేశారు. గత రెండేళ్లుగా పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం మానేశారు. ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లుగా వైఎస్ హాయం తరువాత నెమ్మదిగా ఆరోగ్యశ్రీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైయ్యిందనేది వాస్తవం. ఒకప్పుడు 20శాతం ఉచితంతో మొదలైన ఆరోగ్యశ్రీ తరువాత కాలంలో బిపిఎల్ లబ్దిదారులకు 80శాతం ఉచితం వైద్యం అందిస్తున్నాం. ఇలా దాదాపు పూర్తి స్దాయిలో క్రెడిట్ పై వైద్యసేవలు అందించడం, 1400 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్దితిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలివేస్తున్నామని చెబుతున్నాయి నెట్ వర్క్ ఆసుపత్రులు. రెండు రోజులుగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై నెట్ వర్క్ ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ, గత ప్రభుత్వం నెలకు 50 కోట్ల రూపాయాలు మాత్రమే నిధులు విడుదల చేసింది, మేము 100 కోట్లు ఇస్తున్నాం. దయచేసి అర్ధం చేసుకోండి. మీకు ఇచ్చిన అవకాశం మిస్ యూజ్ చేసుకోవద్దంటూ చెప్పారు.

# నిర్దేశిత సమయంలో భూ సేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాని సీఎం కోరారు...

భారత్ ఫ్యూచర్ సిటీ–అమరావతి–మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్–విజయవాడల మధ్య 70 కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు సరకు రవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని పేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తక్షణమే రంగంలోకి దిగి పీఎం గతిశక్తి లేదా మరే పథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటుందని.. లాభసాటి మార్గమని సీఎం అన్నారు.

హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల– మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు.

మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్–దియోసుగూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా (%ompetent Authority for Land Acquisation) నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులు త్వరగా చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణలో ఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు కాలాకు జాబితాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని సీఎం హెచ్చరించారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని



సీఎం తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టం అమలు చేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్ లేకపోవడంతో అనుమతులు ఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో అవసరమైన వ్యయం భరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో చొరవ చూపి అటవీ అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణకు సీఎం సూచించారు.

తమ కార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించినందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు నిలువుటద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలి

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు నిలువుటద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. మానవ జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రోడ్డు రవాణా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. సిటీ విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి ప్రజలు గ్రేటర్ సిటీకి లక్షలాది కుటుంబాలు వలస వస్తున్నాయని అన్నారు. సిటీ పరిధితో పాటు పెరుగుతున్న జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అధునాతనంగా అందించే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై ప్రతిపాదనలపై చర్చించారు. సీఎంతో పాటు సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సిఎం సెక్రటరీ మాణిక్రాజ్, జిహెచ్ఎంసీ, హైడ్రా, హెచ్ఎండీఏ కమిషనర్లు, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోర్ అర్బన్ సిటీ అభివృద్ధి ప్రణాళికను అయిదు ప్రధాన అంశాలుగా విభజించి, మొత్తం 111 ప్రతిపాదనలను స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్తో వివరించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే ప్రతిపాదనలను మరింత లోతుగా పరిశీలించాలని, ప్రజల అవసరాలు తీర్చే మౌలిక వసతులను ప్రపంచ స్థాయి అధునాతన ప్రమాణాలతో అందించేందుకు పెద్దపీట వేయాలని సీఎం అన్నారు. పైపై మెరుగులు కాకుండా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తెలంగాణ కోర్ అర్బన్ సిటీని అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. కోర్ అర్బన్ సిటీ అభివృద్ధిలో భాగంగా ప్రాథమిక విద్యను అందరికీ అందించే సంస్కరణలు ముందుగా అమలు చేయాలన్నారు. జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కాలేజీలన్నింటినీ గుర్తించాలన్నారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు, 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, 9వ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు మూడు కేటగిరీలుగా నాణ్యమైన విద్యను అందరికీ అందించాలన్నారు. నర్సరీ నుంచి 4వ తరగతి స్కూళ్లపై ముందుగా ఫోకస్ చేయాలని, ప్రభుత్వ స్థలాలు, ఇటీవల కబ్జాలు, ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ప్రభుత్వ భూముల్లో స్కూళ్లకు అధునాతన భవనాలు నిర్మించాలన్నారు. ఇప్పుడు అరకొర వసతులతో ఉన్న నాలుగైదు స్కూళ్లను ఒకే సముదాయంలోకి తీసుకువస్తే మంచి ఫలితాలుంటాయన్నారు. టీచర్ల కొరత తీరిపోతుందన్నారు. పిల్లలకు బ్రేక్ఫాస్ట్, లంచ్, స్నాక్స్ కూడా స్కూల్లోనే అందించి, ప్రభుత్వం తరపున ట్రాన్స్‌పోర్ట్ అందించాలన్నారు. దీంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై ఫీజుల భారం తగ్గుతుందని, ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య పిల్లల భవితకు దోహదపడుతుందన్నారు. వెంటనే ఈ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని విద్యాశాఖను సీఎం ఆదేశించారు. ఇదే విధంగా పేదలందరికీ తక్షణ వైద్య సాయం అందుబాటులో ఉండేలా ప్రత్యేక క్లినిక్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం అధికారులను హెచ్చరించారు. ప్రపంచంలో హైదరాబాద్కు క్లీన్ సిటీ ఇమేజీ తీసుకువచ్చేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులను హెచ్చరించారు. చెత్త సేకరణతో పాటు క్లీన్ సిటీగా రూపొందించే ప్రణాళికలను అమలు చేసే అధికారులకు ప్రభుత్వం తరపున ప్రోత్సహకం ఉంటుందని సీఎం ప్రకటించారు. కోర్ అర్బన్ సిటీలో ఒక్క ప్రభుత్వ ఆఫీస్ కూడా అద్దె భవనాల్లో ఉండేందుకు వీల్లేదని, ప్రతి ఆఫీస్కు సొంత భవనం ఉండాలని సీఎం అన్నారు. వాటికి అవసరమైన స్థలాలు కేటాయించాలని, ప్రాధాన్య క్రమంలో భవనాలు నిర్మించే ప్రణాళిక తయారు చేయాలన్నారు. సెక్రెటేరియట్తో పాటు సిటీలో ఉన్న ప్రభుత్వ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలన్నీ పునరాత్పదక విద్యుత్తున మాత్రమే వినియోగించాలని సీఎం చెప్పారు. వెంటనే ఆఫీసులపై సోలార్ విద్యుత్తు ప్లాంట్లు అమర్చాలని ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీలో నాలాలు, కుంటలు, చెర్వుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు డిజిటల్ ల్యాండ్ డేటాబేస్ విధానం అమలు చేయాలన్నారు. సిటీలో గంటల కొద్దీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ స్టడీ జరగాలని, ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా జరిగేందుకు అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సిటిలో ఉన్న అన్ని జంక్షన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్కు అనుసంధానం చేయాలని చెప్పారు. గూగుల్ సహకారంతో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రణాళిక వెంటనే అమలు చేయాలని సీఎం పోలీసు విభాగాన్ని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ పోలీసింగ్ విధానం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే డ్రోన్లను కొనుగోలు చేయాలన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో వీటిని వినియోగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని చెప్పారు. సిటీలో వర్షం పడితే ట్రాఫిక్ గంటల కొద్దీ ఆగిపోతుందని, జంక్షన్లలో నీళ్లు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని చెప్పారు. కోర్ అర్బన్ సిటీలో మున్సిపల్, పోలీస్, విద్యుత్తు, జలమండలి విభాగాల యూనిట్లు, వాటిని పర్యవేక్షించే అధికారుల పరిధి ఒకేతీరుగా ఉండాలని సీఎం సూచించారు. ఉదాహరణకు మున్సిపల్ జోన్ ఏరియా, అక్కడి పోలీస్ స్టేషన్ ఏరియా, జలమండలి, విద్యుత్తు సర్కిల్ పరిధికి ఒకే హద్దులుంటే అక్కడుండే అధికారుల పర్యవేక్షణ, సమన్వయం సమర్థవంతంగా ఉంటుందన్నారు. అందుకు వీలుగా అన్ని విభాగాలు ఏరియాను, అధికారుల హోదాలను పునర్వవస్థీకరించాలని సీఎం ఆదేశించారు. సిటీలో డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ క్లీనింగ్కు రోబోట్ లను వాడాలని, యంత్ర పరికరాలతోనే క్లీనింగ్ జరగాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో మూసీ పరివాహకంలో ఉన్న అంబర్పేట స్మశాన వాటికను అధునాతనంగా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ నెక్లెస్ రోడ్, ఇందిరా పార్క్, సంజీవయ్య పార్కు ఏరియాను అద్భుతంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా హుస్సేన్ సాగర్ 2.0ను అన్ని హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. స్కై వాక్, సైకిల్ ట్రాక్తో పాటు మల్టీ లెవల్ పార్కింగ్ తో పాటు పర్యాటకులను ఆకట్టుకునే నిర్మాణాలు చేపట్టాలన్నారు. కోర్ అర్బన్ సిటీలో ఉన్న పార్కులన్నింటినీ పిల్లలను ఆకట్టుకునేలా, వారికి ఆహ్లాదంగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం అన్నారు. ఇప్పుడున్న పార్కులన్నీ సీనియర్ సిటిజన్లకు, వాకర్లకు పనికొచ్చేవిగా మారిపోయాయని అన్నారు. అన్ని పార్కుల్లో చిల్డ్రన్ జోన్ తో పాటు పిల్లల ఆటపాటలకు వీలుగా ఆకట్టుకునే ప్లే జోన్లను అభివృద్ధి చేయాలన్నారు. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై అత్యంత పకడ్బందీ వ్యవస్థ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పటిశీలించాలన్న సీఎం కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సిటీలో ఉన్న అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్ తో పాటు, ఎక్కడపడితే అక్కడ ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని సూచించారు. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలన్నారు. డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి సేవించి పట్టుబడితే బాధితులుగా చూడవద్దని, కనీసం పది రోజుల పాటు రీహాబిలిటేషన్ సెంటర్లో ఉంచాలని సీఎం అన్నారు. చెర్లపల్లి జైలు ప్రాంగణంలోనే ఈ రీహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలని అన్నారు. ఈ సెంటర్ నిర్వహణ, పర్యవేక్షణకు ఎక్స్ మిలిటరీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## నేడే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం పర్యటన

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది. ఇంతకాలం మేడారం జాతరకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. జాతర నిర్వహణపై సమీక్షకు సైతం గతంలో ముఖ్యమంత్రులు పెద్దగా శ్రద్ధ చూపేవారు కాదు. తొలిసారిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రోజు మేడారం క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం వెళుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజారులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం... బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల్లో అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం... దర్శనాలతో సరిపుచ్చేవారు. మేడారం అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే సీఎం అధికారులను ఆదేశించారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వీకెండ్, సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# నళినికి అండగా ఉంటాం

**- సిఎం రేవంత్ ఆదేశాలతో కలెక్టర్ పరామర్శ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22( వెలుతురు):**



మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు– కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా –టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు–, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు– నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

**- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం**

**- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు**

**- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన**

**హైదరాబాద్,సెప్టెంబర్ 22( వెలుతురు):**

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు–చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు– అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు– సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో



పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# బస్ ఢీకొనడంతో గాయపడ్డ బైకర్

**- వెంటనే ఆస్పత్రికి తరలించిన మంత్రి సీతక్క**



**ములుగు,సెప్టెంబర్ 22( వెలుతురు):**

బైకును బస్సు ఢీకొట్టడంతో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఏటూరు నాగారం వెళ్తున్న బస్‌ని చిన్నబోయిన పల్లి నుంచి వస్తున్న బైకర్ ప్రమాదానికి గురయ్యారు. అయితే తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. దీంతో ఆ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళు_న్న క్రమంలో గాయాలతో ఉన్న వ్యక్తిని చూశారు. వెంటనే దగ్గరుండి అతడిని హాస్పటల్‌కు పంపించి మానవత్వం చాటుకున్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కల్యాణితో పాటు– కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 ( వెలుతురు):**
రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్

- నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్
- ఎమ్మెల్సీలతో కలసి ఫ్యాక్టరీ సందర్శించిన హరీష్ రావు



**సిద్దిపేట,సెప్టెంబర్ 22( వెలుతురు):**
నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా? అని హరీశ్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందన్నారు. మనం చాలా ఫాక్టరీలు చూస్తుంటామని.. కానీ, ఇది భిన్నమైందన్నారు. ఈ ప్రాంత రైతుల నవశకానికి ఈ ఫ్యాక్టరీ నాంది అని తెలిపారు. గాలిలో తేమ ఎక్కువ ఉన్న చోటనే పామాయిల్ పండుతుందని.. కేసీఆర్ కృషితో రాష్ట్రమంతా పామాయిల్‌కు అనుకూలంగా మారిందన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం వస్తుందన్న ఆయన.. ఉద్యోగులకు నెల రోజుకు జీతం వస్తే.. పామాయిల్ రైతులకు 20 రోజులకే డబ్బులు చేతికి అందుతాయన్నారు. ఇక్కడికి నీళ్లొచ్చినా.. ఆయిల్‌పామ్ సాగవుతున్నా అంతా కాళేశ్వరం పుణ్యమేనన్నారు. 2022 జూన్ 5న రామచంద్రాపూర్‌లోని మడుపు ఎల్లారెడ్డి పొలంలో మొదటి మొక్కతో నాంది పలికామని.. అందరినీ బ్రతిమాలి నాదే బాధ్యత అని భరోసా ఇస్తే పామాయిల్ సాగు చేశారని హరీశ్‌రావుకు గుర్తు చేశారు. చుట్టు-పక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీతో ప్రయోజనం ఉంటు-oదన్నారు. మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగు చేసి ఫ్యాక్టరీ పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. అత్యాధునిక -టె-క్నాలజీతో ఈ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టు-కొని తిరుగుతున్నారని సె-టైర్లు వేశారు. మన ప్రభుత్వం ఉంటే ఏడాది ముందే ఫ్యాక్టరీ ప్రారంభమయ్యేదన్నారు. వంద టన్నుల ఆయిల్ పామ్ గెలలకు 19 టన్నుల పామాయిల్ వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. గోద్రెజ్, పతంజలి సహా అనేక కంపెనీల ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీని చూసిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పెట్టాలన్నది కేసీఆర్ సంకల్పమని.. రైతును రాజును చేసే పంట ఆయిల్ పామ్ సాగు అని తెలిపారు. ఎకరానికి లక్షన్నర రూపాయలు వచ్చే బంగారం లాంటి పంట ఆయిల్ పామ్ అని.. ఇందులో ఇంతర పంటగా కోకో సాగు చేస్తే మరో లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలతో ఎకరానికి ఏడాదికి రూ.2.50లక్షల ఆదాయం వస్తుందని వివరించారు.

# మహారాష్ట్ర, యూపిలను మించాలి

- ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం
- 25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు
- వ్యవసాయరంగపై చర్చలోసిఎం చంద్రబాబు
- వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు

**అమరావతి,సెప్టెంబర్ 22( వెలుతురు):**
ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశు సంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి’ అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై
# దృష్టి పెట్టాల్సిందే

- పారిశ్రామికవేత్తలు పారిపోయేలా ఉండరాదు
- పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు
- అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటీ సిఎం పవన్



**అమరావతి,సెప్టెంబర్22( వెలుతురు):**
పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు-చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహారించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

# అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

- ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి: బాబు




**విశాఖపట్టణం,సెప్టెంబర్ 22( వెలుతురు):**
సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు- చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ- నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

# ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

- ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22( వెలుతురు):**



అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చుని అంచా వేస్తున్నారు. వీటి ఫీజు ను భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్-టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు-అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్లుగా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# పవన్ ఓజి ట్రైలర్ విడుదల

## కత్తితో కనిపించిన పవన్

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు– తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' – ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷–టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ– ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద



అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ– సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్. ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ–మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.








# ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు– తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు– వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు– సమాచారం.

# కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల

2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.




# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు– శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.







# వెంకీ, త్రివిక్రమం కాంబోలో మూవీ

## అక్టోబర్లోఓ రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్

వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ –టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ –టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత ఎస్ రాధాకృష్ణ తెరకెక్కించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్–టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించనున్నాడని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు వెంకీ.

# తెలుగు రాకపోయినా పరదా ఆకట్టుకుంది

మలయాళ నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికలతో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ–వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం–టె–ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా



చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు–వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

**- స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి**

**- శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి**



**అమరావతి,సెప్టెంబర్22( వెలుతురు):** ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష


**- అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు**



**అమరావతి,సెప్టెంబర్22( వెలుతురు):** ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. 'థాంక్స్ మోదీ' స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

# విజయవాడ ఉత్సవ్‌కు తొలగిన అడ్డంకి

**- దేవాలయ భూముల వినియోగంపై పిటిషన్ డిస్మిస్**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్22( వెలుతురు):** విజయవాడ ఉత్సవ్‌కు ఆటంకం తొలగింది. ఉత్సవ్ నిర్వహణకు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు- వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషన ర్‌కు నేరుగా ఏదైనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది. భక్తుల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను నిలిపేందుకు రాజకీయ కారణాలతోనే పిటిషన్ వేశారని చెప్పారు. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని.. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఏమైనా ఉంటే హైకోర్టు చూసుకుంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై జోక్యానికి విషయమేమీ కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ

**- ఇడి కేసు కొట్టేయాలన్న పిటిషన్ తిరస్కరణ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22( వెలుతురు):** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కుఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదీ నేపథ్యం... ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు- వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు-, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించింది.

# కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

**- పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్22( వెలుతురు):** ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు-వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్‌ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు.ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించు కుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ దోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రొయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

# సామాన్య భక్తులకు దర్శన భాగ్యం

**- క్యూర్ కోడ్ ద్వారా సమస్యలు ఆరా**


**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



**విజయవాడ,సెప్టెంబర్22 ( వెలుతురు):** భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటు-చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు- వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు- బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు. అదే సమయంలో విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన సమయంలో మాత్రమే ప్రముఖులు కూడా వస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇదే రీతిన సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సేవలందించాలని ఆదేశించారు.

# బంగారం ధరలు మరింత ప్రియం

**- వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్22( వెలుతురు):** బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

**- పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22( వెలుతురు):** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం




ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

**- చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జ్‌షీట్**

**- అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్**

**- ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం**

**అమరావతి,సెప్టెంబర్ 22( వెలుతురు):** పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ





వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com